రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం

విద్యుత్ సమస్యలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1912కు కాల్ చేయొచ్చు

మధిర పర్యటనలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మోటమర్రిలో రోడ్డు సమస్యను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

మధిర, జూన్ 16: రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. బోనకల్లు మండలంలో ఆదివారం పర్యటించిన ఆయన.. తూటికుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధరణి సమస్యలపై నిర్ణయం తీసుకుంటామని గతంలో చెప్పామని, దానిపై కమిటీ కూడా వేశామని అన్నారు. ఆ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అందరి అభిప్రాయాలు తీసుకుంటుందని, వాటిని ప్రజల ముందు పెడతామని అన్నారు. పారదర్శకంగా ఉండేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. శాశ్వత పరిష్కారం చూపించేందుకు గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో ఎవరికి ఏ ప్రాంతంలో విద్యుత్ సమస్య ఎదురైనా వెంటనే 1912 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. అయితే, విద్యుత్ రంగంలో వాస్తవ పరిస్థితులపై తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అసెంబ్లీలో శ్వేతపత్రం ద్వారా చర్చ పెట్టామని అన్నారు. దానిపై సభలో సభ్యులందరూ మాట్లాడారన్నారు. ఆ సభలో పాల్గొన్న ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి లేచి.. విద్యుత్ కొనుగోలు అంశంపై న్యాయ విచారణ జరపాలని కోరారని అన్నారు. పారదర్శకత కోసం తమ ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించినట్లు చెప్పారు.

బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి: సీపీ

ముస్లిం పెద్దలతో మాట్లాడుతున్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, జూన్ 16: బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ముస్లింలకు సూచించారు. నగరంలో సామూహిక ప్రార్థనలు జరుపుకునే పలు ప్రాంతాలను ఆదివారం పోలీస్ కమిషనర్ సందర్శించారు. ట్రాఫిక్, పార్కింగ్, భద్రతపై అధికారులతో చర్చించారు. ముస్లిం మతపెద్దలతో మాట్లాడారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సీఐలు రమేశ్, మోహన్‌బాబు, మతపెద్దలు షేక్ అబ్దుల్ రషీద్, షరీఫ్, ఇస్మాయిల్ సాబ్, డాక్టర్ అజీజ్ సాబ్, అష్జల్ సాబ్, డాక్టర్ నజీర్ సాబ్, మీరా సాబ్, ఫరీద్ ఖాద్రి, అబ్దుల్ రెహమాన్, మౌలానా అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మంత్రి పరామర్శ

సత్తుపల్లి టౌన్: నివాళి అర్పిస్తున్న తుమ్మల

సత్తుపల్లి టౌన్, జూన్ 16: స్థానిక రాజీవ్ రోడ్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు రామిశెట్టి సుబ్బారావు సతీమణి లక్ష్మీసరోజిని ఇటీవల మృతి చెందారు. సుబ్బారావును, కుటుంబీకులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదివారం పరామర్శించారు. లక్ష్మీసరోజిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, ఉడతనేని అప్పారావు, చల్లగుండ్ల నరసింహారావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, గాదె చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

తాతా మధు పరామర్శ

తిరుమలాయపాలెం: నివాళి అర్పిస్తున్న తాతా మధు

తిరుమలాయపాలెం, జూన్ 16: మండలంలోని పిండిప్రోలులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కాంపాటి రమేష్(54) కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు పరామర్శించారు. చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళి అర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు.

ఎమ్మెల్యే రాగమయి పరామర్శ

పెనుబల్లి, జూన్ 16: కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు భూక్యా కృష్ణవేణి కుమార్తె తేజస్విని ఇటీవల మృతిచెందింది. ఆ కుటుంబాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదివారం పరామర్శించారు. తేజస్విని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

మలీదు పద్మకు నివాళి

ఖమ్మం రూరల్, జూన్ 16: సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) జిల్లా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు సతీమణి పద్మ ఇటీవల మృతి చెందారు. మండలంలోని కాచిరాజుగూడెంలో నాగేశ్వరరావును, కుటుంబీకులను పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పరామర్శించారు. పద్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు గోకినపల్లి వెంకటేశ్వరరావు, ఆవుల అశోక్, బందెల వెంకయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు గొడుగు పంపిణీ

వైరాటౌన్, జూన్ 16: లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగులను ఆదివారం వీధి వ్యాపారులకు లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, మరికంటి రాంగోపాల్, రిషివర్ష తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే మహాసభల ఆహ్వాన కమిటీ ఎన్నిక

ఖమ్మం, జూన్ 16: ఖమ్మంలో ఈ నెల 19. 20 తేదీల్లో జరగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్-ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(టీయూడబ్ల్యూజే-ఐజేయూ) రాష్ట్ర మూడవ మహాసభలకు ఆహ్వాన కమిటీని ఆదివారం జరిగిన సమావేశం ఎన్నుకుంది. డాక్టర్ కూరపాటి ప్రదీప్ అధ్యక్షుడిగా, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా మొత్తం 150 మందితో ఈ కమిటీ ఏర్పడింది. ఈ మహాసభల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రెస్ అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఇతర రాజకీయ ప్రముఖులు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథిరెడ్డి, తాతా మధు, లింగాల కమల్‌రాజు సహా వివిధ పార్టీల నాయకులు తదితరులు అతిథులుగా పాల్గొంటారు. మహాసభల విజయవంతం కోసం పలువురు జర్నలిస్టులతో 8 కమిటీలను ఏర్పాటుచేసినట్లు టీయూడబ్ల్యూజే-ఐజేయూ అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మైనర్లతో డ్రైవింగ్ చేయిస్తే కఠిన చర్యలు

ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

మామిళ్లగూడెం, జూన్ 16 : ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మైనర్ పిల్లలకు వాహనాలు నడిపేందుకు ఇస్తే చట్టపరంగా కఠినచర్యలు తప్పవని ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు హెచ్చరించారు. ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్‌లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆదివారం చేపట్టిన వాహనాల తనిఖీలో 50 మంది మైనర్లను పట్టుకున్నట్లు తెలిపారు. వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. ఇది మళ్లీ పునరావృతమైతే డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలను సీజ్ చేసి, వారితోపాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరుపరుస్తామని హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ట్రాఫిక్ సీఐ మోహన్‌రావు, ఎస్సై, ఆర్ఎస్సై సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నివిధాలా సహాయ సహకారాలు

ఖమ్మం టౌన్ ఏసీపీ ఎస్‌వీ రమణమూర్తి

చిన్నారులకు మందులు పంపిణీ చేస్తున్న ఏసీపీ రమణమూర్తి

ఖమ్మం సిటీ, జూన్ 16 : తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు మొదటి నుంచి పోలీసులు అండగా నిలుస్తూ వస్తున్నారని, తమ శాఖ ద్వారా అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఖమ్మం టౌన్ ఏసీపీ ఎస్‌వీ రమణమూర్తి అన్నారు. ఆదివారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయం వద్ద రక్తదాతలు, రక్తదాన శిబిరాలు నిర్వహించే వారిని సన్మానించి చిన్నారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా తలసేమియా చిన్నారులకు గతంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామని, తలసేమియాలో కూడా వారికి రక్తం కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం నగరంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటుకు తాము కృషి చేస్తామని అన్నారు. రక్తదానం చేస్తున్న దాతలను అభినందించారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేసన్ టాటా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కన్నారపు ప్రసాద్ ఈ నెల చిన్నారుల మందుల కోసం అసోసియేషన్ తరపున సంకల్ప సంస్థకు రూ.50 వేలు అందజేశారు. రక్తదాతలు బోస్ యాదవ్, అంజని, సతీష్, నాగరాజు, డాక్టర్ డి.నారాయణమూర్తి, పావని, రవిచందర్, పి.అనిత, ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

తండ్రికి తలకొరివి పెడుతున్న కుమార్తె

మధిర, జూన్ 16: మండలంలోని మాటూరు పేట గ్రామస్తుడు ధనిశెట్టి అప్పారావుకు ఇద్దరు కుమార్తెలు. అప్పారావు ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. పెద్ద కుమార్తె రాజేశ్వరి తండ్రికి తలకొరివి పెట్టింది.

ఉచితంగా కృత్రిమ పాదాలు పంపిణీ

ఖమ్మం, జూన్ 16 : ఖమ్మం నగరంలోని గట్టయ్యసెంటర్‌లో ఉన్న రోటరీక్లబ్ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్‌లో 105మంది దివ్యాంగులకు ఏకం యూఎస్ఏ సంస్థ ఆర్థికసాయంతో ఉచితంగా కృత్రిమ పాదాలను ఆదివారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా వికాస్ తరంగణి ఖమ్మంజిల్లా అధ్యక్షుడు పోలా శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గోళ్ళ రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ ఆఫ్ ఖమ్మం చైర్మన్ మల్లాది వాసుదేవ్, సెక్రెటరీ సాంబశివరావు, క్లబ్ అధ్యక్షుడు ఎన్.రవీంద్రనాథ్, సర్వీస్ కో- ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు, అసిస్టెంట్ గవర్నర్ పి.భూషన్‌రావు, క్లబ్ సెక్రెటరీ హరి శ్రీనివాస్, సభ్యులు మేకల భిక్షమయ్య, సుధాకర్, రామకృష్ణలను అభినందించి సంస్థ సేవలను కొనియాడారు. సంస్థ ద్వారా ఎంతోమందికి ఉచితంగా కృత్రిమ పాదాలను అందించడం సంతోషదాయకమని, భవిష్యత్‌లో మరింతమందికి సేవలు అందించాలని ఆకాంక్షించారు

గ్రామీణ వైద్యులు పరిధికి మించి వైద్యం చేయొద్దు

కారేపల్లి, జూన్ 16: గ్రామీణ వైద్యులు తమ పరిధికి మించి వైద్యం చేయొద్దని సింగరేణి సీఐ బీ తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం కారేపల్లి క్రాస్‌రోడ్డులో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సింగరేణి మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీఐ తిరుపతిరెడ్డి, మండల వైద్యాధికారి భూక్యా సురేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో పనిచేసే ఆర్ఎంపీలు రాజకీయాలకు అతీతంగా ప్రాథమిక వైద్యసేవలు మాత్రమే అందించాలని సూచించారు. ఎవరైనా పరిధికి మించి వైద్యం చేస్తే చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, నాయకులు పగిడేపల్లి వెంకట్రామయ్య, వాసుదేవరావు, కారేపల్లి, కామేపల్లి, ఇల్లెందు మండలాల అధ్యక్షుడు మండేపూడి వీరయ్యచౌదరి, దుస్సా మనోహర్, మల్లికార్జున్, నాయకులు మొహమ్మద్ సాధిక్‌అలీ, బీ.వెంకటేశ్వర్లు, ఆకారపు రఘు, దాసరి వెంకటేశ్వర్లు, గణితి సైదులు, మధు, బండి వెంకటేశ్వర్లు, కొండలరావు, హైమదర్‌పాషా పాల్గొన్నారు.

వైరా గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ కార్యవర్గం ప్రమాణస్వీకారం

కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సభ్యులు

వైరాటౌన్, జూన్ 16: ప్రిసైడింగ్ ఆఫీసర్ లయన్ వుండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో 2వ చాటర్ నైట్ నందు ఇండక్షన్ ఆఫీసర్ లయన్ కేవీ ప్రసాద్ నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సంవత్సరం 175 సర్వీస్ కార్యక్రమాలు చేసినందుకు క్లబ్ డిస్ట్రిక్ట్‌లో మొదటి స్థానంలో ఉంటుందని తెలిపారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సిహెచ్‌వి.శివప్రసాద్ మాట్లాడుతూ.. గత సంవత్సరం 175 సేవా కార్యక్రమాలు చేసిన వుండ్రు వరలక్ష్మిని అభినందించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. వుండ్రు శ్యామ్‌బాబు, కోడె సతీష్‌కుమార్, దశరథ్, తుమ్ములూరి మురళీధర్‌రెడ్డి, లగడపాటి ప్రభాకర్‌రావు, కొమ్మినేని భారతి, శివప్రసాద్, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, దివ్య, పెనుగొండ ఉపేందర్‌రావు, బుచ్చిరామారావు, గంగవరపు కిషన్, న్యూలిటిల్ ఫ్లవర్స్ కరస్పాండెంట్ పోతినేని భూమేష్, కుర్రా సుమన్, వైరా క్లబ్ సభ్యులు, ప్రాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మించిన బీఎస్ఎఫ్ జవాన్

తిరుమలాయపాలెం, జూన్ 16: మండలంలోని పిండిప్రోలులో గంగమ్మ తల్లి గుడి వద్ద వాటర్ ట్యాంకును స్థానికుడైన బీఎస్ఎఫ్ జవాన్ జక్కుల అప్పారావు-అనూష దంపతులు నిర్మించారు. తన తండ్రి జక్కుల మాన్‌సింగ్ జ్ఞాపకార్థంగా రూ.65,000 వ్యయంతో దీనిని నిర్మించినట్లు అప్పారావు చెప్పారు

క్రమం తప్పని వైద్యసేవలు చరిత్రాత్మకం

మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరాటౌన్, జూన్ 16: బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో 108 నెలల నుంచి క్రమం తప్పని వైద్యసేవలు అందించడం చరిత్రాత్మకమైన కృషి అని వైరా ప్రముఖుడు చింతనిప్పు వెంకటయ్య అన్నారు. ప్రతి నెలా మూడో ఆదివారం వైరా సీపీఎం కార్యాలయంలో బోడేపూడి కళానిలయం వైద్యశిబిరం 108 నెలల నుంచి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రముఖ వైద్యులు చీకటి భారవి, సుబ్బారావు ఆదివారం వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా చింతనిప్పు వెంకటయ్య, బొంతు రాంబాబు మాట్లాడారు. కార్యక్రమంలో పాపినేని రమేష్, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, గుడిమెట్ల రజిత, మాదినేని రజిని, గుడిమెట్ల మోహన్‌రావు, అనుమోలు రామారావు, పాసంగులపాటి చలపతిరావు, కంభంపాటి సత్యనారాయణ, అయిలూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గిరిజనులపై దాడులను అరికట్టాలి

మాట్లాడుతున్న భూక్యా వీరభద్రం

కొణిజర్ల, జూన్ 16: రాష్ట్రంలో గిరిజనులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని మేకాలకుంటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ విద్య, మౌలిక సమస్యలు పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలో మైనర్ గిరిజన బాలికలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ నెల 21, 22 వైరాలో గిరిజన సంఘ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని, వాటిని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ కొణిజర్ల మండల అధ్యక్షుడు తేజావత్ కృష్ణకాంత్‌నాయక్, తేజావత్ అశోక్‌నాయక్, బావ్‌సింగ్, హేమంత్‌నాయక్, నాగరాజునాయక్, వెంకటేష్, తావుర్యనాయక్, లక్ష్మణ్, అశోక్, అరవిందు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

కనకపూడి జోజి (ఫైల్)

మధిర, జూన్ 16: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాలు.. మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఆదివారం రోడ్డు దాటుతున్న క్రమంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ రెండు వాహనాలపై వెళ్తున్న వైరా మండలం నారపల్లి గ్రామస్తుడు కనకపుడి జోజి(40), మధిర మండలం కృష్ణాపురం గ్రామస్తుడు భూక్యా ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి, అప్పటికే జోజి మృతిచెందినట్లు చెప్పారు. ఆర్టీసీ మధిర డిపోలో అద్దె బస్సు డ్రైవర్‌గా జోజి పనిచేస్తున్నాడు. అత్తమామల గ్రామమైన సిరిపురంలో భార్య, ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నాడు. ప్రసాద్‌ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

హోరాహోరీగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్

విజేతలుగా నిలిచిన క్రీడాకారులు

ఖమ్మం సిటీ, జూన్ 16 : ఖమ్మం డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం హోరాహోరీగా జరిగాయి. అండర్-11 బాలుర సింగిల్స్‌లో సత్యాల సాహిత్, బానోత్ రేవంత్, బాలికల విభాగంలో ల్యోసా, నిత్య సంతోషి, బాలుర డబుల్స్‌లో బానోత్ రేవంత్, సత్యాల సాహిత్, అశ్విన్ రాజ్ - అభిరాజ్‌లు విజేతలుగా నిలిచారు. బాలుకల డబుల్స్‌లో ల్యోసా - టి.ఆద్య, గుర్రం నిత్య, పంజాల సియోనా గెలిచారు.

బస్ షెల్టర్ ప్రారంభం

తుమ్మలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే దంపతులు, బస్ షెల్టర్ దాతలు

సత్తుపల్లి, జూన్ 16: మండలంలోని గంగారం గ్రామంలో దాసరి వెంకట్రామిరెడ్డి కుటుంబం నిర్మించిన బస్ షెల్టర్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారంఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి ప్రారంభించారు. నిర్మాణ దాతలను అభినందించారు. గౌడ సంఘం కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, చల్లగుండ్ల నరసింహారావు, ఉడతనేని అప్పారావు, దొడ్డా శ్రీనివాసరావు, నున్నా రామకృష్ణ, కొప్పుల నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ కలెక్టర్‌కు సన్మానం

కలెక్టర్ గౌతమ్‌తో కొండబాల, లింగాల

మధిర, జూన్ 16: బదిలీ అయిన కలెక్టర్ వీపీ గౌతమ్ రాష్ట్ర విత్త నాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లాపరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆదివారం క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. కలెక్టర్‌గా ఆయన అందించిన సేవలను గుర్తు చేస్తూ అభినందించారు, బదిలీ వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు పలికారు.

ఉపాధ్యాయినికి సత్కారం

మాలతిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి టౌన్, జూన్ 16: ఉద్యోగం విరమించిన ప్రభుత్వ ఉపాధ్యాయిని మాదిరాజు మాలతిని ఎమ్మెల్యే మట్టా రాగమయి-దయానంద్ దంపతులు ఆదివారం సత్కరించారు. స్థానిక జే కన్వెన్షన్ హాల్‌లో ఈ వీడ్కోలు-సత్కార కార్యక్రమంలో మండల విద్యాశాఖ నోడల్ అధికారి రాజేశ్వరరావు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ శైలకుమారి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు చెంచురెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, చిత్తులూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్ల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న ఫొటో, వీడియోగ్రాఫర్లు

సత్తుపల్లి టౌన్, జూన్ 16: మండలంలోని కాకర్లపాడు గ్రామ సమీపంలోని మామిడి తోటలో సత్తుపల్లి మండల ఫొటో, వీడియోగ్రాఫర్ల సమావేశం, ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగాయి. పరిమి వెంకటేశ్వరరావు, సమాంజలి, రాము, రామకృష్ణ, మిక్సింగ్ హరేంద్రనాథ్, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, పాషా, నడ్డి నాగేశ్వరరావు, తాళ్లమడ రవి, కిషోర్, కృష్ణ, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం

తాము చదువుకున్న కళాశాల వద్ద పూర్వ విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 16 : నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఆదివారం 37 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఆనాటి మధుర స్మృతులను తలుచుకొని మైమరిచిపోయారు. ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1984-87లో బీఎస్సీ బీజెడ్సీ తెలుగు మీడియం చదివిన విద్యార్థులు అపూర్వ సమ్మేళనంలో కలుసుకొని మురిసిపోయారు. ఆటలు ఆడి, పాటలు పాడి తమ విద్యార్థి దశలా గడిపారు. వివిధ రంగాల్లో మంచిస్థాయిలో స్థిరపడిన వారు ఒకేచోట కలిసి తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో మమత వైద్య కళాశాల సత్యనారాయణరెడ్డి, సైకాలజిస్ట్ బండి గణేశ్, జూలూరుపాడు ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, కేవీ కృష్ణారావు, వెంకటేశ్, నిమ్మల శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, గంగాధర్, రామానుజం, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

ఖమ్మం, జూన్ 16 : ఖమ్మం బైపాస్ రోడ్డులోని విజయనగర్‌కాలనీలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి ఆదివారం ప్రత్యేకపూజలు చేశారు. వేలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. భాగం హేమంతరావు దంపతులు, పోట్ల వెంకటేశ్వరరావు దంపతులు, ఇంటూరి తులశమ్మ పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఫణిభట్ల రాజలింగయ్య, వైస్ చైర్మన్ బుద్దా రామకృష్ణ, సెక్రటరీ పెంట్యాల వెంకటనర్సయ్య, జాయింట్ సెక్రటరీ చండ్ర వీరభద్రరావు, కోశాధికారి కపులూరి అప్పారావు, సభ్యులు మండెపూడి కృష్ణయ్య, దొడ్డ నరసింహారావు, భూక్యా భిక్షపతి, కార్పొరేటర్ రోహిణి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్ పాల్గొన్నారు.